


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్రప్రదేశ్

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 28, ఫిబ్రవరి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



# గోల్డ్ కార్డ్ వీసా..

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**


అక్షర విజేత,వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త పౌరసత్వ విధానాన్ని తెరపైకి తేనున్నారు. ఆయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత బుధవారం తొలి కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన 'గోల్డ్ కార్డ్' వీసాలను తేనున్నట్లు వెల్లడించారు. ఈ గోల్డ్ కార్డ్ వీసాల ద్వారా ఐదు మిలియన్ల పెట్టుబడి పెట్టే.. విదేశీ పెట్టుబడిదారులు అమెరికా పౌరసత్వాన్ని పొందేందుకు ట్రంప్ ప్రభుత్వం మార్గం

-మిగతా2లో

# ఉగాదికి పీ-4 ప్రాజెక్ట్

- నాలుగు గ్రామాల్లో పైలెట్‌గా అమలు
- దాదాపు 40 లక్షల కుటుంబాలకు లబ్ధి
- ఆగస్టు కల్లా 5 లక్షల కుటుంబాల ధృవీకరణ పూర్తి
- బంధనమ్ ప్లాట్ ఫామ్‌లో కుటుంబ వివరాల నమోదు
- అధికారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అక్షర విజేత,అమరావతి

రాష్ట్రంలో అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం కూటమి ప్రభుత్వం పీ-4 కార్యక్రమానికి ఉగాది నుంచి శ్రీకారం చుట్టనుంది. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ-4 విధానాన్ని ప్రవేశపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలకు అదనంగా ఈ కార్యక్రమం ద్వారా అట్టడుగున ఉన్న వారికి మరింత చేయూతను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది.దీనికి సంబంధించి పీ-4, ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఉండవల్లి నివాసంలో ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..పేదరికం లేని సమాజమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. సంపన్న కుటుంబాలు సమాజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలకు, మద్దతుగా నిలబడటమే పీ4 విధానం ముఖ్య ఉద్దేశం కావాలని నిర్దేశించారు. ఇందుకు నిర్మాణాత్మక, స్థిరమైన విధానం ఉండాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీ-4 విధానం ఈ ఉగాది నాటికి కార్యరూపం దాల్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.తొలుత రాష్ట్రంలోని 4 గ్రామాల్లో పీ-4 విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ పైలెట్ ప్రాజెక్టుతో 5,869 కుటు-ంబాలకు లబ్ధి పొందుతాయని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.

వివరాలు2లో

# ఆర్టీసీ వీసీగా ఎండీ తిరుమలరావు

- పీటీడీ కమిషనర్ బాధ్యతలూ ఆయనకే
- సవరణ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

అక్షర విజేత,అమరావతి

ఆర్టీసీ వీసీ, ప్రజా రవాణా కమిషనర్‌గా ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావును ప్రభుత్వం నియమించింది. గతంలో జారీ చేసిన జీవో 210ని సవరిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ తాజాగా 411 జీవో జారీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.గత నెల 31న డీజీపీ, ఆర్టీసీ ఎండీగా ఉద్యోగ విరమణ చేసిన తిరుమలరావును ప్రభుత్వం ఆర్టీసీ ఎండీగా ఏడాది పాటు నియమిస్తూ జీవో 210ని ప్రభుత్వం జారీ చేసింది

-మిగతా2లో





# అస్సాంలో భూ ప్రకంపనలు..5.0 తీవ్రత

అక్షర విజేత, హైదరాబాద్:

దేశంలోని ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో భూకంప ప్రకంపనల కారణంగా భూమి కంపించింది. అర్ధరాత్రి 2:25 గంటలకు బలమైన భూకంపం సంభవించింది. భూకంపం సంభవించినప్పుడు చాలా మంది గాఢ నిద్రలో ఉన్నారు. ఈ భూకంపం బలమైన ప్రకంపనలు అస్సాంలోని మోరిగావ్‌లో సంభవించాయి.

-మిగతా2లో




# మల్లేశ్వర స్వామి వారి రథాన్ని లాగిన నారా లోకేష్

అక్షర విజేత, మంగళగిరి

శివరాత్రి వేడుకల్లో భాగంగా మంగళగిరిలోని బ్రహ్మసూత్రం గల శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం నిర్వహించిన రథోత్సవంలో మంత్రి ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తుల శివనామ స్మరణ, అశేష జనసందోహం మధ్య రథాన్ని

-మిగతా2లో



# ప్రముఖ హాలీవుడ్ నటుడు హ్యాక్‌మ్యాన్ మృతి

అక్షర విజేత, హైదరాబాద్:

ప్రముఖ హాలీవుడ్ నటుడు హ్యాక్‌మ్యాన్(95) మృతి చెందారు. న్యూ మెక్సికోలోని తన ఇంట్లో ఆయనతో పాటు ఆయన భార్య, పెంపుడు శునకం కూడా చనిపోయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే వీరి మరణానికి కారణం తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేస్తున్నారు. ఆయన మృతి పట్ల పలువురు హాలీవుడ్ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.



# సీఎం చంద్రబాబుని కలిసిన పీటీ ఉష

- ఆంధ్రప్రదేశ్ 2029లో జాతీయ క్రీడల నిర్వహణకు అవకాశం ఇవ్వాలి
- అమరావతిలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు ఉత్తమ అవకాశాలు

వివరాలు2లో

# అనధికార, అక్రమ నిర్మాణాలకు చెక్..

**కొత్త మార్గదర్శకాలను జారీ**

అక్షర విజేత,అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో అనధికార, అక్రమ నిర్మాణాలకు సంబంధించి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇటీవల అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల ఆధారంగా ఈ మార్గదర్శకాలను రూపొందించారు. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ గురువారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## సీఎం చంద్రబాబుని కలిసిన పీటీ ఉష

**అక్షర విజేత, హైదరాబాద్:**

భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష సీఎం చంద్రబాబును కలిశారు. ఉండవల్లిలోని తన నివాసంలో సీఎం పీటీ ఉషతో భేటీ అయ్యారు.భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష సీఎం చంద్రబాబును కలిశారు. ఉండవల్లిలోని తన నివాసంలో పీటీ ఉషతో సీఎం భేటీ అయ్యారు. ఈ సదర్భంగా వారు నూతన క్రీడా విధానం, అథ్లెట్లకు శిక్షణపై చర్చించారు.ఆంధ్రప్రదేశ్ 2029లో జాతీయ క్రీడల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని పీటీ ఉషను కోరినట్లు సీఎం చంద్రబాబు వేదికగా పేర్కొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కేంద్రాన్ని రాష్ట్రానికి తీసుకురావడంలో ఆమె మద్దతు కోరినట్లు వెల్లడించారు. అమరావతిలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీని అభివృద్ధి చేయడంపై చర్చించామని చెప్పారు. ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు ఉత్తమ అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం స్పష్టం చేశారు.

## అనధికార, అక్రమ నిర్మాణాలకు చెక్..

**పురపాలకశాఖ విడుదల చేసిన మార్గదర్శకాలు:**

ఆక్యుపేషన్ సర్టిఫికెట్ పొందడానికి భవన యజమానుల వద్ద అండర్ టేకింగ్ తీసుకోవాలి. ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఉంటేనే భవనాల్లో నివాసానికి అనుమతి ఇవ్వాలి.నిర్మాణం పూర్తయ్యే వరకు ప్లాన్‌ను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలి.సంబంధిత అధికారులు సమయానుసారంగా బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలి.డీవియేషన్ (అనుమతించని మార్పులు) సరిచేసే వరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇవ్వకూడదు.డీవియేషన్ ఉన్న భవనాలకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇచ్చినట్టయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటారు.నివాసయోగ్య ధ్రువపత్రం జారీ అయిన తర్వాతే తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు కల్పించాలి.అక్రమంగా నిర్మించిన భవనాలకు ట్రేడ్, బిజినెస్ లైసెన్స్‌లు మంజూరు చేయకూడదు.జోనల్ ప్లాన్ ప్రకారం అనుమతించని మార్పులు లేకుండా నిర్మాణాలు ఉండేలా చూడాలి.బ్యాంకులు రుణాలు మంజూరు చేసే ముందు నివాసయోగ్య ధ్రువపత్రం ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించాలి.ఈ మార్గదర్శకాలు రాష్ట్రవ్యాప్తంగా అమలయ్యేలా అధికారులందరూ కఠిన చర్యలు తీసుకోవాలని పురపాలకశాఖ స్పష్టం చేసింది.

## ఆర్టీసీ వీసీగా ఎండీ తిరుమలరావు

రాష్ట్ర రవాణా, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐఎఎస్ అధికారి కాంతిలాల్ దండాను పీటీడీ కమిషనర్‌గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలతో నియమిస్తూ జీవో 26ను జారీ చేసింది. కాంతిలాల్ దండేను కమిషనర్‌గా నియమించడంతో తిరుమలరావు పాత్ర ఆర్టీసీ ఎండీగా మాత్రమే పరిమితమైంది.ఉద్యోగుల సంక్షేమం, ఆర్థికపరమైన అంశాలన్నీ కూడా పీటీడీ కమిషనర్ నిర్వహించాల్సి ఉంటుంది. అంటే తిరుమలరావు పాత్ర బస్సుల నిర్వహణ, గ్యారేజీల పరిశీలనకే అధికారికంగా పరిమితమయ్యారు.కాగా, తాజా ఉత్తర్వులతో గతంలో మాదిరిగానే ఆర్టీసీ వైఎస్ ఛైర్మన్, పీటీడీ కమిషనర్ బాధ్యతలను ఎండీ తిరుమలరావు నిర్వహించనున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## గొల్లపూడి లో ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే వసంత

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**



ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో గురువారం పర్యటించారు. గొల్లపూడిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, ఎన్డీఏ కూటమి, సమావేశమయ్యారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు, మాట్లాడుతూ... విజయవాడ రూరల్ మండలంలోని గ్రామాలతో పాటు మైలవరం నియోజకవర్గంలో పోలింగ్ శాతం క్రమేపీ పెరిగిందన్నారు. నేడు సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ జరుగుతుందన్నారు. ఎన్డీఏ కూటమి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


## అస్సాంలో భూ ప్రకంపనలు..5.0 తీవ్రత

గౌహతి, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో భూమి కంపించింది.తెల్లవారుజామున 2:25 గంటలకు 16 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (%చీజూ%) తెలిపింది.రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.0గా నమోదు అయ్యింది. గురువారం తెల్లవారుజామున భూమి కంపించడంతో ప్రజలు భయభ్రాంతులకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులుపెట్టారు.

## గోల్డ్ కార్డ్ వీసా..

సుగమం చేసింది. ఈ గోల్డ్ కార్డ్ వీసాలు విపరీతంగా అమ్ముడుపోతాయని కేబినెట్ సమావేశంలో ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. 'భారత్, చైనా, జపాన్ ఇలా ఏ దేశాల నుంచైనా.. వివిధ ప్రదేశాల నుంచైనా.. ప్రతిష్టాత్మకమైన హార్వర్డ్, వార్టన్ స్కూల్ ఆఫ్ ఫైనాన్స్, యేల్ విశ్వవిద్యాలయాల్లో చదువుకునేందుకు విద్యార్థులు వస్తారు. గ్రాడ్యుయేషన్ పూర్తిచేస్తారు. వారికి ఇక్కడ జాబ్ ఆఫర్స్ కూడా వస్తాయి. కానీ పౌరసత్వం లేని కారణంగా వారి జాబ్ ఆఫర్లు రద్దు అవుతాయి. జాబ్ ఆఫర్ వచ్చిన వ్యక్తి అమెరికాలో ఉంటారో లేదో తెలియదు. అందుకే ఇలాంటి సమస్యను పరిష్కరించడానికే మేము గోల్డ్ కార్డ్ వ్యవస్థను తీసుకొచ్చాము. ఒక కంపెనీ గోల్డ్ కార్డ్‌ను కొనుగోలు చేస్తే.. ఆ కంపెనీలో ఉద్యోగం తెచ్చుకున్న ఏ దేశానికి చెందిన పౌరుడైనా సరే.. అమెరికాలో ఉండవచ్చు. ఈ గోల్డ్ కార్డు ద్వారా ఏ కంపెనీ అయినా.. ఏ దేశానికి చెందిన వ్యక్తులనైనా ఉద్యోగాల్లో నియమించుకోవచ్చు. వివిధ కంపెనీలు ఈ గోల్డ్ కార్డులను కొనుగోలు చేసి.. అమెరికా ఇమ్మిగ్రేషన్ పాలసీలో భాగస్వామ్యమవుతాయి. ఇప్పటివరకు ఇమ్మిగ్రేషన్ విధానం సరిగ్గా లేదు. విదేశీ కంపెనీలు డబ్బులు సరిగ్గా చెల్లించడం లేదు. ఈ గోల్డ్ కార్డ్ వీసాల ద్వారా అమెరికాకు కంపెనీలు చెల్లించే డబ్బును సక్రమంగా చెల్లిస్తాయి. దీంతో మేము కూడా జాతీయ రుణాల్ని త్వరగా తీరుస్తాము' అని ఆయన అన్నారు. అమెరికాయేతరులు దేశంలో ఉంటే.. ఎటువంటి సుంకాలు ఉండవు. ఇదే వారికి గొప్ప పెట్టుబడి అవుతుంది అని ట్రంప్ అన్నారు.

# ఉగాదికి పీ-4 ప్రాజెక్ట్



**ఆగస్టుకు కుటుంబాల ధృవీకరణ**

పి-4 విధానం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను జీఎస్‌డబ్లుఎస్ డేటాబేస్, హౌస్‌హోల్డ్ సర్వే, గ్రామసభ ధృవీకరణ ద్వారా గుర్తించడం జరుగుతోంది. 2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాలు మెట్ట భూమి ఉన్న భూ యజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారిని, ఫోర్ వీలర్ ఉన్నవారిని, 200 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న వారిని, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారిని, ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న కుటుంబాల వారిని ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. తద్వారా నిజంగా పేదరికంలో ఉన్నవారికి సాయం అందజేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలు పీ-4 కు అర్హులుగా ప్రాథమికంగా నిర్ధారించారు.

**కొనసాగుతున్న హౌస్ హోల్డ్ సర్వే**

హౌస్ హోల్డ్ సర్వే మొదటి దశ కింద రాష్ట్రంలో 10 జిల్లాల్లో ఫిబ్రవరి 20 నుంచి సర్వే జరుగుతోంది. ఇది మార్చి 2నాటికి పూర్తవుతుంది. ఈ పది జిల్లాల్లో 52 లక్షల కుటు-ంబాలు ఉంటే 27 లక్షల కుటుంబాల సర్వే పూర్తయ్యింది. రెండో దశ కింద రాష్ట్రంలో మిగిలిన 16 జిల్లాల్లో హౌస్ హోల్డ్ సర్వే మార్చి 8 నుంచి మొదలుపెట్టి మార్చి 18 నాటికి పూర్తి చేస్తారు. ఈ 16 జిల్లాల్లో 76 లక్షల కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. పేద కుటు-ంబాలకు ఇప్పటికే అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలకు అదనంగా వారి సాధికారత కోసం పి-4 విధానం ద్వారా సాయం చేయనున్నారు. ఈ సర్వేలు అట్టడుగున ఉన్న వారిని గుర్తించడానికే తప్ప,వీటి ఆధారంగా ఇప్పటికే ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధి దారుల్లో ఎటు-వంటి మార్పులు చేయరు.

**బంధనమ్ ఫ్లాట్ ఫామ్‌లో కుటుంబ వివరాల నమోదు**

%లబ్దిదారుల ధృవీకరణ పూర్తి అయిన తర్వాత సమృద్ధి బంధనమ్ ఫ్లాట్ ఫామ్‌లో ఆయా కుటు-ంబాల వివరాలు పొందు పరుస్తారు. లబ్ధి పొందాల్సిన కుటు-ంబాలతో సాయం చేసే కుటుంబాలను అనుసంధానించడమే ప్రభుత్వ పాత్రగా ఉంటుంది. ఎక్కడా ప్రభుత్వం నేరుగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించదు. మ్యాచింగ్, ఎనర్జింగ్, ట్రాకింగ్ వరకే ప్రభుత్వ పాత్ర ఉంటుంది. ఇందులో ఎటువంటి ఒత్తిడి ఉండదు. స్వచ్ఛంధంగా ఆయా కుటుంబాలు, వ్యక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చు.

**పీ-4లోకి ఆగస్ట్ కల్లా 5 లక్షల కుటుంబాలు ..**

ఈ ఉగాదికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అమల్లోకి రానున్న ఈ కార్యక్రమంలో ఈ ఏడాది ఆగస్టు నాటికి 5 లక్షల అభిలాషి కుటుంబాలను సమృద్ధి బంధనమ్ కింద తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఉన్నతాధికారులు పీయూష్ కుమార్, కాటంనేని భాస్కర్, ప్లానింగ్ విభాగ అధికారులు పాల్గొన్నారు.

# మల్లేశ్వర స్వామి వారి రథాన్ని లాగిన నారా లోకేష్

లాగారు.ఇక దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**కృష్ణాయపాలెంలో విశ్వేశ్వరస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవంలో పాల్గొన్న మంత్రి**

మంగళగిరిలో వేడుక అనంతరం కృష్ణాయపాలెంలోని శ్రీశ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవంలో నారా లోకేష్ పాల్గొన్నారు. అనంతరం విశ్వేశ్వర స్వామి వారిని మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. విశ్వేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## విశాఖ వేదికగా అతిపెద్ద కెరీర్ ఫెయిర్ !

- టాప్ కంపెనీలు.. 10 వేలకు పైగా ఉద్యోగాలు
- పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి లోకేష్



రాష్ట్రంలోని నిరుద్యోగులకు మంత్రి నారా లోకేష్ శుభవార్త అందించారు. విశాఖలోని గీతం యూనివర్శిటీలో అతిపెద్ద కెరీర్ ఫెయిర్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 49 అగ్రశ్రేణి ఐటీ, ఐటీఏఎస్ కంపెనీలతో కలిపి 10,000కు పైగా ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్ను ఆయన గురువారం సాయంత్రం విడుదల చేశారు.

కాగా, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (%చీూూూజూవీ%) మార్చి 5, 6 తేదీల్లో ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్‌తో కలిసి ఈ ఫెయిర్‌ను నిర్వహిస్తోంది. అభ్యర్థులు మార్చి 3లోగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని%ఔ% ఈ కెరీర్ ఫెయిర్ లో భాగస్వాములు కావాలని లోకేశ్ సూచించారు.



# యూనివర్సిటీని మెప్పించిన చుంచులూరు చిత్ర కళ





**అక్షరవిజేత,మద్రిపాడు/నెల్లూరు బ్యూరో :**

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి లో ఈ నెల 27న అంతర్జాతీయ మాతృ భాషా ఉత్సవాలు-2025. ప్రాచ్య పరిశోధనా సంస్థ,మరియు తెలుగు అధ్యన శాఖ,తెలుగు సంపద బెంగుళూరు వారి. ఆద్వర్యంలో ,తెలుగు భాష సంస్కృతి ,సంప్రదాయాలు మీద (తెలుగు మహాసభ నిర్వహణ సందర్భముగాచిత్ర కళా ప్రదర్శన ను తిరుపతి ఆర్ట్ సొసైటీ వారు నిర్వహించిన కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఉప కులపతి అప్పారావు అన్నమయ్య భవన్ లో లాంఛనం గా ప్రారంభించారు.ఇరువై ఐదు మంది విశిష్ట చిత్ర కారులు చేసిన,వేసిన చిత్రాలను ప్రదర్శించారు.అందులో చుంచులూరు ఉన్నత పాఠశాల తెలుగు టీచర్ శివ శంకరయ్య దారముతో చేసిన ప్రతిమలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఉపకులపతి ,మరియు తెలుగు శాఖ పెద్దలు పి. సి.వెంకటేశ్వర్లు దారపు ప్రతిమలను ఆశక్తి గా తిలకించి తయారి విధానాన్ని అడిగితెలుసుకునీ ప్రత్యేకముగా అభినందించారు.వారికి తెలుగు టీచర్ అన్నమయ్య ప్రతిమను అందించారు.


# ఇంటి పట్టాలు మంజూరు చేయకుండా పేదల జోలికొస్తే సహించం

**ఆరు రోజులుగా దీక్షలు చేస్తున్నా మొద్దు నిద్రలో ఉన్న రెవిన్యూ అధికారులు**
**బద్వేల్ భూ పోరాటాలకు మద్దతుగా జిల్లా వ్యాప్త ఉద్యమం చేస్తాం..**
**సిపిఐజిల్లా కార్యవర్గ సభ్యులు బి . రామయ్య**



**అక్షరవిజేత,బద్వేలు/నెల్లూరు బ్యూరో :**

గత సంవత్సర కాలంగా గోపవరం మండలం పి పి కుంట వద్ద గుడిసెలు, రేకుల షెడ్లు వేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయడంలో రెవిన్యూ అధికారులు జాప్యం చేయడాన్ని నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పీ. పీ గుంట ఏ.బి బ ర్ధన్ కాలనీవాసులు గత ఆరు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలను గురువారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రామయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇల్లు లేని నిరుపేదలు మండల వ్యాప్తంగా ఉన్న వారు గత ప్రభుత్వ హయాంలో సర్వేనెంబర్ 15 61 ప్రభుత్వ భూమిలో గుడిసెలు రేకుల షెడ్లు వేసుకొని జీవిస్తున్నారని అలాంటి వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తాసిల్దార్, ఆర్డీవో, దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోవడంతో విదిలేని పరిస్థితుల్లో రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారని ఇంత జరుగుతున్న ఏ ఒక్క రెవిన్యూ అధికారి కనీసం అటువైపు రాకపోవడం శోచనీయం అని పేదల పట్ల రెవెన్యూ అధికారులు అలసత్వం చేస్తున్నారని మండలంలో తాసిల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరం నుంచి కబ్జాల పరంపర కొనసాగుతున్నదని శ్రీనివాసపురం నుండి పి.పి కుంట వరకు భూ బకాసురులు కబ్జాదారులు ఎకరాలు ఎకరాలు ఆక్రమించుకుంటే వాళ్ల పట్ల రెవెన్యూ అధికారులు ఉదాసీనంగా ఉన్నారని కేవలం రెండు సెంట్లు జాగాను పేదవాడు ఆక్రమిస్తే అదేదో అంతర్జాతీయ సమస్య అయినట్లు రూములను పడగొడతాం అని హెచ్చరిక జారీ చేయడం చూస్తుంటే భారత రాజ్యాంగం ప్రకారం జీవించే హక్కు కూడా కాలరాస్తున్నారు ప్రతి మనిషికి కూడు గూడు గుడ్డ ఇవ్వాల్సిన ప్రభుత్వాలు వాటి నుంచి పక్కకు వైదలడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎర్రజెండా ఆశ్రయించి భూపరటలు నిర్వహిస్తే అక్కడ కూడా పేద ప్రజలకు అన్యాయం చేయాలని అధికారులు చూస్తున్నారని అయితే పేదల జోలికి వస్తే ఎన్ని అక్రమ కేసులు పెట్టిన జైలుకు పంపించిన ఎన్ని నిర్బంధాలు పెట్టినప్పటికీ పేదలకు ఇంటి పట్టాలు మౌలిక సౌకర్యాలు దక్కేంతవరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని ఆయన తెలిపారు దీక్షలో ఉన్న వారు మొక్కవోని ధైర్యంతో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు దీక్ష భూ ఆయన కోరారు మీరు చేస్తున్న పోరాటానికి జిల్లా పార్టీ తో పాటు ప్రొద్దుటూరు పార్టీ కూడా మీకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ భూ పోరాట కమిటీ కన్వీనర్ పీ.వీ రమణ శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు ఓబులమ్మ లక్ష్మమ్మ కే .పెంచలయ్య విజయ్ సుబ్బారాయుడు మరియు 21 మంది కాలనీవాసులు దీక్షలో కూర్చున్నారు.







## ప్రశాంతంగా నాదెండ్లలో ఎమ్మెల్సీపోలింగ్



**అక్షర విజేత నాదెండ్ల**

ఉమ్మడి కృష్ణ, గుంటూరు శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలు - 2025 చిలకలూరిపేట నియోజకవర్గంలోని నాదెండ్ల మండల కేంద్రమైన నాదెండ్ల జడ్.పి. హైస్కూల్ లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్ జరుగుతుంది. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు బారులు తీరారు.

## ప్రశాంతంగా యడ్లపాడులో ఎమ్మెల్సీ పోలింగ్



**అక్షర విజేత ఎడ్లపాడు**

ఉమ్మడి కృష్ణ, గుంటూరు శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలు - 2025 చిలకలూరిపేట నియోజకవర్గంలోని యడ్లపాడు మండల కేంద్రమైన యడ్లపాడు లూథరన్ హైస్కూల్ లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్ జరుగుతుంది.

## పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**అక్షర విజేత చిలకలూరిపేట**

పట్టణంలోని ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ హైస్కూల్ లో ఓటు వేసిన ప్రత్తిపాటి పుల్లారావు ఓటు వేసిన అనంతరం శారద హైస్కూల్, యడ్లపాడు, నాదెండ్ల మండలాల్లో పోలింగ్ బూత్ ల పరిశీలిస్తున్నారు. బూత్ లు పరిశీలించి, స్థానిక నాయకులకు పలు ఏజెంట్లకు సూచనలిచ్చారు. ఏజెంట్లు 100 శాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలనీ తెలిపారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట పట్టణంలోని ఆర్ వి ఎస్ సి వి ఎస్ హైస్కూల్లో ఓటుహక్కును వినియోగించుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



## కన్నుల పండువుగా భీమేశ్వర స్వామి రథోత్సవం

**అక్షరవిజేత,భీమవరం:**

భీమవరం భీమేశ్వర స్వామి రథోత్సవం కనుల పండువగా సాగింది. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కొబ్బరి కాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. దేవస్థానం నుంచి సింహాద్రి అప్పన్న దేవస్థానం రోడ్డు, రెస్ట్ హౌస్ రోడ్డు మీదుగా మావుళ్ళమ్మ దేవస్థానం వరకు రథోత్సవం సాగింది. అధిక సంఖ్యలో భక్తులు రథోత్సవాన్ని తిలకించారు.



## పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించిన జనసేన పార్టీ

# మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు





**అక్షర విజేత మంగళగిరి....!**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ రోజు సందర్భంగా మంగళగిరి పట్టణంలోని వి.టి.జె.ఎం డిగ్రీ కాలేజిలోని 276,277,277(%ూ%),278,279, 280, సి.కె. జూనియర్ కళాశాలలోని 272,273,274,275,275(%ూ%) పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన %ూ్రామీ×ణజ% చైర్మన్ మరియు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు గారు, ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదనరావు గారు, జనసేన పార్టీ %మీవీజ% అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు గారు, గుంటూరు పార్లమెంటరీ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు గారు, రాష్ట్ర మహిళ కార్యదర్శి ఆకుల జయసత్య గారు, మంగళగిరి పట్టణ టిడిపి అధ్యక్షులు దామర్ల వెంకట రాజు గారు మరియు కూటమి నాయకులు తదితరులు...

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే మద్దిపాటి





**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలో ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగే దేవరపల్లి మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, రాజమహేంద్రవరం పార్లమెంటు అధ్యక్షులు కేఎస్ జవహర్ పర్యవేక్షించారు. పోలింగ్ సరళిని నాయకులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట దేవరపల్లి మండల టిడిపి అధ్యక్షులు ఆంద్రు అనిల్, జనసేన పార్టీ నియోజకవర్గ డి సువర్ణరాజు, సీనియర్ తెలుగుదేశం నాయకులు కొయ్యలమూడి చినబాబు, పెనుమత్స సుబ్బరాజు, ఉప్పులూరు రామారావు, బల్ల సూర్యచక్రం,, గద్దె సుబ్రమణ్యం, జనసేన నాయకులు కాట్నం గణేష్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దున్న సుమన్ బాబు, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు

**అంబటి తిరుపతిరావు ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం**






**అక్షర విజేత తాడేపల్లి....!**

మహాశివరాత్రి సందర్భంగా తాడేపల్లి సీతానగరం శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో అంబటి తిరుపతి రావు,అంబటి వెంకటేశ్వరరావు, అంబటి రఘు రాముడు ఆధ్వర్యంలో గురువారం 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు గారు ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి అంబటి తిరుపతిరావు, అంబటి వెంకటేశ్వరరావు, అంబటి రఘు రాముడు, శివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం స్వామివారి కల్యాణం, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి మహోత్సవాలను నిర్వహిస్తూ, వేలాదిమంది భక్తులకు అన్న దాన కార్యక్రమాలను దాతల సహాయంతో ఘనంగా నిర్వహించడం ఐక్యమత్యాన్ని చాటడమే కాకుండా సేవా దృక్పథంతో ఎందరికో మేలు చేకూరుస్తుందని ఆశిస్తూ స్వామివారి కృపాకటాక్షాలు తాడేపల్లి మరియు మంగళగిరి నియోజకవర్గం స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు జనసేన పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు సీతానగరం శివాలయంలో శివుడు కళ్యాణం అలాగే అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదట్లో 50 మందితో అన్నదాన కార్యక్రమం మొదలుపెట్టామని

నేడు వెయ్యి మంది వరకు అన్నదాన కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పర్వతం మధుసుధానరావు, జనసేన పార్టీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, %మీవీజ% అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు శివ నాగేంద్రం, సిద్దే రఘుబాబు, వీరిశెట్టి వెంకటేశ్వరరావు,నానాజీ, మల్లి, తిరుమల శెట్టి గోపీనాథ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు టంకసాల ఈశ్వర్ నాయుడు, కార్యదర్శి వల్లూరు శివ, %చీణూ% కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రథోత్సవానికి విచ్చేసిన భక్తులకు పిఈపిఎల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలతాలికలు పంపిణీ.




**అక్షర విజేత మంగళగిరి....!**

శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని పీఈపిఎల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గాలిగోపురం వద్ద భక్తులకు గురువారం సాయంత్రం పాలతాలికలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఈపిఎల్ సభ్యులు మాట్లాడుతూ పి ఈ పి ఎల్ అధినేత పితాళ్ళ మస్తాన్ రావు ఆధ్వర్యంలో పాలతాలికల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. మంగళగిరిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం (శివాలయం) నందు నిర్వహించిన స్వామివారి రథోత్సవానికి హాజరైన భక్తులకు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.పితాళ్ళ మస్తాన్ రావు పేద ప్రజలకు గత కొంత కాలంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారని అన్నారు. భక్తుల సేవలోను ఆయన తరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈపిఎల్ ట్రస్ట్ సభ్యులు తోట నాని,రాజశేఖర్, సత్యనారాయణ, ప్రగడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.


## మండలంలోప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలో ఉభయగోదావరి జిల్లాల పట్ట బద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగి సాయి. మండలంలో 2166 మంది పట్టభద్రులు ఉండగా1439 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.66.44 శాతం పోలింగ్ నమోదయింది. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ నాగేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో, ఎస్సై వి సుబ్రహ్మణ్యం పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు.

# అన్ని దానల కెల్లా అన్నదానం గొప్పది





## భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో అన్న సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు







**అక్షరవిజేత,భీమవరం :**

అన్ని దానల కెల్లా అన్నదానం గొప్పదని, దైవ కార్యక్రమంలో అన్నదానం చేయడం భగవంతుడు మెచ్చే కార్యక్రమమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం వీరమ్మ పార్క్ సెంటర్ లోని శ్రీపార్వతి సమేత భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని గురువారం నిర్వహించిన అన్న సమారాధనను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. ముందుగా భోగలింగేశ్వర స్వామివారికి అభిషేకం చేసి మహా నివేదన నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. సుమారు 3000 మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, బండి రమేష్ కుమార్, ఇందుకూరి రామలింగరాజు, యర్రంశెట్టి శివకృష్ణ, ఆలయ పునః నిర్మాణ కమిటీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి సూర్యప్రకాష్, అధ్యక్ష, కార్యదర్శులు రావూరి బ్రహ్మాజీ, దారపురెడ్డి త్రివిక్రమరావు, ఉపాధ్యక్షులు వానపల్లి దుర్గారావు, జాయింట్ సెక్రటరీ ముల్లు శ్రీనివాస్, ట్రెజరర్ తలారి కిషోర్, జాయింట్ సెక్రటరీ గంగుమళ్ల సుబ్బారావు, వానపల్లి సూరిబాబు, రామాయణం చిన్నారి, రావూరి అనంత్, చలపతిరావు, వన్నెంరెడ్డి సత్యేంద్ర, అమరపల్లి నాయుడు, నాగరాజు, వెంకన్న బాబు, పడమటి రామకృష్ణ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## భీమవరంలో పోలింగ్ బూత్‌లను సందర్శించిన ఎమ్మెల్యే అంజిబాబు



**అక్షరవిజేత,భీమవరం :**

భీమవరం నియోజకవర్గంలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్ లను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) సందర్శించారు. భీమవరం పొట్టి శ్రీరాముల బాలికొన్నత పాఠశాల, ఎస్ సిహెచ్ బిఆర్ ఎం హైస్కూల్, లూథరన్ హైస్కూల్, వీరవాసరంలోని ఎంఆర్ కె జిల్లా పరిషత్ హైస్కూల్లో జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సెంటర్ లకు చేరుకొని సందర్శించారు. ప్రతి పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.








# కల్యాణం...కమనీయం..

## కళ్యాణ మహెూత్సవాన్ని పట్టు వస్త్రాలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు దంపతులు...



**అక్షరవిజేత,భీమవరం :**

పంచారామ క్షేత్రమైన భీమ వరం శ్రీసోమేశ్వర జనార్ధన స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి కళ్యాణ మహెూత్సవాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) దంపతులు తెల్లవారు జామున స్వామి వారికి పట్టు వస్త్రాలను అందించారు. కళ్యాణ మహెూత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం దేవస్థాన అర్చకులు కళ్యాణ క్రతువుని శాస్త్రోక్తంగా జరిపించారు. శివ నామ స్మరణతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మికత సంతరించుకుంది. అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించారు. ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# శోభాయమానంగా సాగిన శివయ్య రధోత్సవం





**అక్షరవిజేత,భీమవరం :**

శివా ..శివా .. హరోమ్ హరా .. అంటూ శివయ్య రధోత్సవం శోభాయమానంగా సాగింది. పంచారామక్షేత్రమైన భీమవరం శ్రీఉమాసోమేశ్వర జనార్ధన స్వామి రధోత్సవం కన్నుల పండువుగా నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) రధోత్సవాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. దేవస్థానం నుంచి నాచువారి సెంటర్ వరకు కోలాహలంగా శివ నామస్మరణతో మహిళా భక్తుల హారతులతో ముందుకు సాగింది.





# మైలవరంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు, విస్తృతంగా పర్యటన





**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం,ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మైలవరం నియోజకవర్గంలో, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు,గురువారం విస్తృతంగా పర్యటించారు. ఇబ్రహీంపట్నం, జి.కొండూరులలో పోలింగ్ సరళిని పరిశీలించి, ఆతర్వాత మైలవరం పట్టణంలో కూడా పోలింగ్ సరళిని గురువారం పరిశీలించారు. మైలవరం పట్టణంలో కూటమి, సభ్యులు ఏర్పాటు చేసిన సహాయక శిబిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా కూటమి, సభ్యులు ఓటర్లకు అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించారు. ఓటర్లకు వారి సీరియల్ నెంబరు, జాబితాలో క్రమసంఖ్య తదితర వివరాలను కూటమి, సభ్యులు వెతుకుతూ సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణ ప్రసాదు, మాట్లాడుతూ... కూటమి శ్రేణులు ఓటర్లకు అందిస్తున్న సేవలు భేష్ అంటూ అభినందించారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు వ్యవహరించాలన్నారు. పట్టభద్రులు వారి ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు



**అక్షరవిజేత ,చింతలపూడి :**

చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల లింగాపాలెం మండలం వెస్ట్ యడవల్లి గ్రామములో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా తలార్లపల్లి గ్రామములో ఈడా సూరిబాబు కు సంబంధించిన ప్లాస్టిక్ డ్రమ్ లో నిల్వ ఉంచిన (400) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి మరియు (2) లీటర్లు నాటు సారాయి స్వాధీనము చేసుకొని , అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది.అలాగే ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భముగా మరియు డ్రై డే సందర్భముగా చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామము లో ధాలాదులి శ్రీనివాస్ వద్ద నుండి 6 డ్యూటీ పెయిడ్ లిక్కర్ 180 ఎమ్ఎల్ పరిమాణము గల మద్యం సీసాలు స్వాధీన పరచుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది అలాగే చింతలపూడి మండలం రాఘూవాపురం గ్రామములో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ కేసు లో నిందితుడు అయిన పెంకే విజయ్ కుమార్మరియు డ్యూటీ పెయిడ్ లిక్కర్ కేసులో నిందితుడు అయిన దాలాదులి శ్రీనివాస్లను 129 బిఎన్ఎస్ఎస్ చట్టం ప్రకారం మండల మేజిస్ట్రేట్ చింతలపూడి వారి ఎదుట హాజరు పరచి బైండ్ ఓవర్ చేయడమైనదనీ ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!



# ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి



**అక్షర విజేత, దేవరపల్లి**

ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు దేవరపల్లి మండలంలో గురువారం జరిగాయి దేవరపల్లి పోలింగ్ కేంద్రంలో. కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆయన సతీమణి సుజాత తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే తో ఎన్డీఏ కూటమి నాయకులు, ఆంద్రు అనిల్, పెనుమత్స సుబ్బరాజు, జనసేన నాయకులు డి సువర్ణ రాజు జనసేన నాయకులు డి సువర్ణ రాజు, బొల్లిన విజయ భాస్కర్, బళ్ళ సూర్య చక్రం తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**అక్షరవిజేత,లింగపాలెం :**

లింగపాలెం మండలం శింగగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఓటింగ్ సరళీని పర్యవేక్షణ చేస్తున్న చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ చింతలపూడి నియోజవర్గంలో ఎక్కువ శాతం పోలింగ్ జరిగేలా చూడాలని ఆయన పిలుపునిచ్చారు పట్టభద్రులు ఎమ్మెల్సీ కూటమీ అభ్యర్థి పేరభత్తుల రాజశేఖర్ విజయం కాంక్షిస్తూ నియోజవర్గంలోని చింతలపూడి లింగపాలెం కామవరపుకోట జంగారెడ్డిగూడెం మండలాలలో జరుగుతున్న పోలింగ్ సరళినీ పరిశీలిస్తూ సుడిగాలి పర్యటన చేశారు.

కార్యకర్తలకు నాయకులకు దిశనిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుత్తా. సాయిసత్య వరప్రసాద్ సర్పంచ్ ఎలమంచి సత్యనారాయణ. దువ్వూరి బాబురావు గజ్జ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేయరా?



**అక్షర విజేత కుప్పం**

చిత్తూరు జిల్లా కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. ప్రతినిత్యం వందలాదిమంది రోగులు ఆసుపత్రికి వచ్చి పోతుంటారు. అయితే కుప్పం వంద పడకల ఆసుపత్రి ప్రాంగణం అపరిశుభ్రంగా పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో విష సర్పాలు తిరుగుతోందని ఆసుపత్రికి వచ్చే రోగులు వాపోతున్నారు. వీటిని పట్టించుకోకుండా అధికారులు వ్యవహరించడం చాలా దారుణమని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆసుపత్రి ప్రాంగణంలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

